ప్రజాశక్తి
సోమవారం 16 డిసెంబర్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

అనర్హుల పింఛన్లు తొలగిస్తాం..

- త్వరలో అర్హులకు కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు
- రాష్ట్ర మంత్రి డాక్టర్ స్వామి



మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్


సామాజిక పింఛన్లలో అనర్హులను తొలగిస్తామని, ప్రస్తుతం సర్వే కొనసాగుతోందని, త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఆదివారం ఒంగోలు వచ్చిన ఆయన కలెక్టరేట్‌లో పాత్రికేయులతో మాట్లాడారు. తమ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తోందని, ఇందులో ఎటువంటి వెనకడుగు వేయబోమన్నారు. పేదల సంక్షేమానికి, అభివద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గహాల్లో పది, ఇంటర్ పరీక్ష ఫలితాలు మరింత మెరుగుపరిచేలా ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. విద్యార్థులను వారి ప్రతిభ ఆధారంగా కేటగిరీలుగా విభజించి, పరీక్షల్లో మరింతగా రాణించేలా వారికి అవసరమైన బోధన అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వసతి గహాల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు. వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది 40 మంది నీట్ ద్వారా వైద్య విద్యకు ఎంపికయ్యారని, 60 మంది ఐఐటీ, నిట్ లలో ప్రవేశం సాధించారని తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల పాల్గొన్నారు.



సిపిఎం జిల్లా నూతన కమిటీతో రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సిపిఎం జిల్లా కార్యదర్శిగా మాబు

- 26 మందితో జిల్లా కమిటీ ఎన్నిక
- జిల్లా వెనుకబాటు, వెలిగొండపై ఉద్యమాలకు మహాసభ పిలుపు



ప్రజాశక్తి-చీమకుర్తి, ఒంగోలు బ్యూరో

సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఎస్‌కె.మాబు ఎన్నికయ్యారు. చీమకుర్తిలోని బూచేపల్లి కళ్యాణ మండలంలో (కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్) మూడు రోజుల పాటు జరిగిన 14వ సిపిఎం జిల్లా మహాసభలు ఆదివారంతో ముగిశాయి. మహాసభలలో 8 మందితో జిల్లా కార్యదర్శి వర్గం ఎన్నికైంది. జిల్లా కార్యదర్శిగా మాబు, కార్యదర్శివర్గ సభ్యులుగా సయ్యద్ హనీఫ్, పూనాటి ఆంజనేయులు, జివి.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, ఎం.రమేష్, డి.సోమయ్యను ఎన్నుకున్నారు. మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిష్యత్తు కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. సమస్య లపై రానున్న కాలంలో కేంద్రీకరించి పని చేయాలని, తద్వారా పార్టీ బలోపేతానికి పునాదులు వేయాలని సూచించారు. మహాసభలో వెనకబడిన జిల్లాగా ప్రకటించిన ప్రకాశం జిల్లా అభివద్ధికి రూ.పది వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు నీరు అందేలా చర్యల కోసం భవి ష్యత్తులో ఉద్యమాలు చేపట్టాలని మహాసభ పిలుపునిచ్చింది. విద్యుత్ ఛార్జీలపైనా ప్రజలను సమీకరించి ఆందోళన చేయాలని మహాసభ ▶ 2లో

ఓడల తయారీకి మోటుపల్లి తీరం అనుకూలం

- గ్రీన్‌ఫీల్డ్ పోర్టు ఏర్పాటుకు అనువైన ప్రాంతం
- రాజుల కాలంలో ప్రముఖ ఓడరేవుగా ప్రసిద్ధి పొందిన 'మోటుపల్లి'
- ఇప్పటికే కేంద్ర మంత్రికి నివేదించిన ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని 'మోటుపల్లి' ఓడరేవు రాజుల కాలంలో ప్రముఖ వర్తక, వాణిజ్య కేంద్రంగా పేరుపొందింది. ఇక్కడ నుంచి పలు దేశాలకు ఎగుమతులు, దిగుమతులు జరిగాయి. గతంలో ఓడరేవుగా ప్రసిద్ధి పొందిన ఈ ప్రాంతంలో ఓడల తయారీ పరిశ్రమ, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ఏర్పాటు కోసం కావలసిన అన్ని సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. అన్ని అనుకూల అంశాలు ఉన్న మోటుపల్లి, పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతాన్ని ప్రత్యేక బందం ద్వారా పరిశీలించి, ఇక్కడ ఓడల తయారీ పరిశ్రమ పోర్టు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివద్ధికి, తద్వారా జిల్లా అభివృద్ధి కషి చేయాలని ప్రజానీకం కోరుతున్నారు. ఈ మేరకు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సమగ్ర నివేదికను రూపొందించి పంపారు.



జిల్లాలోని పర్చూరు నియోజకవర్గం చిన్నగంజాం పరిధిలోని మోటుపల్లి-పెద్ద గంజాం సముద్ర తీర ప్రాంతం ఓడల తయారీ పరిశ్రమకు, గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణ యూనిట్ అనువైన ప్రాంతంగా ఉంది. భౌగోళికంగా కూడా అనువైన ప్రాంతం. ఇక్కడ సహజ వనరులు, చదువుకున్న యువత, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయి. వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. మెరుగైన రవాణా వ్యవస్థ ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర రాజధానులకు దగ్గరలో ఈ ప్రాంతం ఉంది.

ఇక్కడ పూర్వ కాలంలో మోటుపల్లి ఓడరేవు ద్వారా ఎగుమతి, దిగుమతులు జరిగాయి. సుగంధ ద్రవ్యాలు రవాణాకు పెట్టింది పేరుగా చరిత్రలో నిలిచింది. ప్రధానంగా ఇక్కడ రొంపేరు కాలువ ద్వారా నీరు సముద్రంలో కలుస్తున్నందున, సముద్ర రవాణాకు మంచి వాతావరణం ఉంది. అలాగే మోటుపల్లి-పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం చిన్నగంజాం మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. అలాగే జాతీయరహదారి 216 కి అతి సమీపంలో, మరో జాతీయ రహదారి-16 (చెన్నై-కోల్‌కతా కారిడార్)కు దగ్గరగా ఉంది. సముద్ర తీర ప్రాంతానికి రైల్వే లైన్ 7 కి.మీ.ల దూరంలో ఉంది. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి (120 కి.మీ.లు) దగ్గరలో మోటుపల్లి ప్రాంతం ఉంది. గతంలో విస్తృతంగా జల రవాణా జరిగి, చారిత్రాత్మకమైన జలరవాణా మార్గంగా పేరుపొందిన బకింగ్ హామ్ కెనాల్ అతి దగ్గరలో ▶ 2లో



పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్‌అన్సారియా

అమరజీవి స్ఫూర్తితో ముందుకు..

పొట్టిశ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించిన మంత్రి, కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను భవిష్యత్తు తరాలకు తెలియజేస్తూ, ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన 'ఆత్మార్పణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా తొలుత ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఉన్న పొట్టి శ్రీరాముల విగ్రహానికి మంత్రి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పలు సంఘాల నేతలు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో 'ఆత్మార్పణ సభ' నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో మద్రాసు నుంచి ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైందన్నారు. రాష్ట్రం కోసం మాత్రమే కాకుండా దళితులకు దేవాలయ ప్రవేశం కోసం, స్వాతంత్ర్య పోరాటంలో పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రకాశం జిల్లాతో కూడా పొట్టి శ్రీరాములుకు ఎంతో అనుబంధం ఉందన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో పొట్టి శ్రీరాములు నిస్వార్థ పోరాట యోధునిగా గాంధీజీ నుంచి ప్రశంసలు అందుకున్నారన్నారు. కుటుంబ సమస్యలు వేధిస్తున్నా స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. దేశ ▶ 2లో

నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు

- రంగు మారిన పొగాకు
- నష్టాల బాటలో రైతన్నలు

ప్రజాశక్తి-మార్కాపురం

నకిలీ విత్తనాలు రైతులను నట్టేట ముంచుతున్నాయి. కొన్ని విత్తన కంపెనీలు, విత్తన వ్యాపారులు స్వలాభం కోసం రైతన్నలు ఏమైపోయినా పర్వాలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కొందరు దురాశాపరులు నకిలీ విత్తనాలను రైతులకు అమ్మి వారిని నిలువునా దగా చేస్తున్నారు. నకిలీ విత్తనాలతో పంటలు సాగు చేసిన రైతన్నలు నష్టాలతో నట్టేట మునిగిపోతున్నారు. తాజాగా పొగాకు రైతులు నకిలీ విత్తనాలు కారణంగా తీవ్రంగా నష్టపోయారు. పొగాకు రావాల్సిన రంగు రాకుండా నలుపు, ఆకుపచ్చ రంగుల్లో దిగుబడి రావడంతో దిక్కు తోచని స్థితిలో పొగాకు రైతులు లబోదిబోమంటున్నారు.

ఈ ఏడాది మిర్చికి ధర ఆశించిన మేర లభించడం లేదు. ఈ కారణంగా మిర్చి పంట సాగుబడి తగ్గింది. దాని స్థానంలో పత్తి సాగు పెరిగింది. గతంలో కురిసిన వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతింది. దెబ్బతిన్న పత్తి సాగులో నష్టాన్ని పూడ్చేందుకు పొగాకు పంటపై కొందరు రైతులు ఆసక్తి కనబరిచారు. వైట్ బర్లీ పొగాకు క్వింటా ధర రూ.15,500/- పొగాకు బోర్డు ప్రకటించింది. తక్కువ ఖర్చుతో పంట సాగు చేయవచ్చనే ఆలోచనతో దెబ్బతిన్న పత్తి పంటను చెడగొట్టి పొగాకు సాగుకు శ్రీకారం చుట్టారు. మార్కాపురం ప్రాంతంలో అక్కడక్కడ మాత్రమే పొగాకు సాగుబడిలో ఉండేది. మిరప దిగుబడులకు గిట్టుబాటు ధర



నల్లగా మారిన పొగాకు

లేకపోవడంతో మిర్చి రైతులు, పత్తి రైతులు పొగాకు సాగుబడిలోకి వచ్చారు. ఈ ఏడాదిలో కొత్తగా పొగాకు సాగు చేసిన రైతులు ఉన్నారు. ఏదో లాభం వస్తుందని ఆశించారు. కొన్ని నకిలీ కంపెనీలు, నకిలీ వ్యాపారుల మాయాజాలంతో మార్కెట్‌లో నాసిరకం విత్తనాలు వచ్చేశాయి. పొగనారు మళ్లు పెంచే రైతులు నమ్మకంతో ఆ విత్తనాలతో నారు పెంచారు. అదే నారును పొగాకు సాగు చేయాలనుకున్న రైతులు కొనుగోలు చేశారు. నారు కోనుగోలు ఖర్చు ఎకరానికి రూ.18 వేల వరకు వచ్చింది. పంట సాగు నుంచి దిగుబడి వచ్చే వరకు రూ.50 వేల ఖర్చు ఒక్కో ఎకరానికి తగ్గలేదు. మొక్క నాటిన నుంచి 60 రోజుల్లో ఆకు కొట్టుకు వస్తుంది. తీరా కొట్టుకు వచ్చిన ఆకును పాకల్లో తాళ్లకు కుచ్చి ఆరబెట్టిన తరువాత ఆశించిన రంగు రాలేదు. లేత గోధుమ రంగు లేదా కాఫీ రంగు రావాలి. ఆ విధంగా రంగు వచ్చిన పొగాకు మాత్రమే అమ్ముడుపోతుంది. ఆ రంగు కాకుండా నల్లగా, ఆకుపచ్చ రంగుల్లో పొగాకు దిగుబడి వచ్చింది. ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా రంగు లేకపోవడంతో కొనుగోలు అవకాశం లేకుండా పోయింది. ఒక్కో రైతు ఎకరానికి రూ.50 వేలకు తగ్గకుండా నష్టాల్లో మునిగారు. ఏమి చేయాలో రైతన్నలకు దిక్కు తోచడం లేదు. మిర్చి ధర లేక... పత్తి పంట దిగుబడి రాక... పొగాకుపై పెట్టుకున్న ఆశలు ఆడియాసలుగా మిగిలాయని పొగాకు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కాపురం మండలంలోని గజ్జలకొండ ప్రాంతంలో ఈ రంగు సమస్య తీవ్రంగా ఉంది. పొగాకు విత్తనాల్లో జిపిఎ రకం ఒకటి కాగా మరొకటి ఐటిసి రకం. పై కంపెనీల ప్యాకెట్లతో నకిలీ విత్తనాలు మార్కెట్‌లో చలామణి కావడంతో వాటిని వినియోగించిన రైతన్నలు తీవ్రంగా నష్టాలకు గురికావాల్సి వచ్చింది. దీనిపై ప్రభుత్వం స్పందించాలని, నకిలీ విత్తనాలకు మూల కారణం ఎవరో తేల్చాలని పొగాకు పంటతో నష్టపోయిన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుకు జరిగిన నష్టానికి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శిగా మాబు

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానించింది. మహాసభలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, కారుసాల సుబ్బరామమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు.

విజయవంతంగా ముగిసిన మహాసభ

సిపిఎం 14వ జిల్లా మహాసభలు చీమకుర్తిలో మూడు రోజులపాటు జరిగాయి. ఆదివారం నాడు మహాసభలు విజయవంతంగా మూశాయి. తొలి రోజు ర్యాలీ, బహిరంగ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. వీధులు ఎరుపెక్కాయి. కష్టజీవులు ఎర్రజెండా పట్టుకొని కదలివచ్చారు. సిపిఎం రాష్ట్ర నేతలు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. భవిష్యత్తులో పోరాటాలకు, ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

26 మందితో జిల్లా కమిటీ సభ్యులు

26 మందితో సిపిఎం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఎస్‌కె.మాబు (జిల్లా కార్యదర్శి), కార్యదర్శివర్గ సభ్యులుగా సయ్యద్ హనీఫ్, పూనాటి ఆంజనేయులు, జివి.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎం.రమేష్, డి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులుగా ఊసా వెంకటేశ్వర్లు, ఎల్లంపల్లి ఆంజనేయులు, కాలం సుబ్బారావు, బి.రఘురాం, కంకణాల రమాదేవి, పి.కల్పన, టి.రంగారావు, జి.రమేష్, పూసపాటి వెంకట్రావు, పీసీ కేశవరావు, కె.మాల్యాద్రి, బంకా సుబ్బారావు, కేజీ మస్తాన్, జె.జయంత్‌బాబు, డీకేఎం రఫీ, ఉబ్బా ఆదిలక్ష్మి, వి.బాలకోటయ్య, జి.బాలనాగయ్యను ఎన్నుకున్నారు. రాష్ట్ర మహాసభకు 16 మంది ప్రతినిధులను జిల్లా మహాసభల్లో ఎన్నుకున్నారు.

ఐక్యంగా ముందుకు సాగుతాం
సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు

జిల్లాలో పార్టీని ఐక్యంగా నడిపించేందుకు కృషి చేస్తానని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు అన్నారు.. పార్టీ సీనియర్ నేతల సలహాలు, సూచనలతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. మహాసభలలో చర్చకు వచ్చిన సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలు చేపడుతామని తెలిపారు. జిల్లా కమిటీ నాయకత్వం ఐక్యంగా ముందుకు సాగేలా కృషి చేస్తామని ఉద్ఘాటించారు.

ఓడల తయారీకి మోటుపల్లి తీరం అనుకూలం

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. రెండు తెలుగు రాష్ట్రాలకు అతి సమీపంలో అన్ని అంశాలలో అనుకూలమైన సముద్ర తీర ప్రాంతం ఇదే కావడం గమనార్హం. బాపట్ల జిల్లా కేంద్రానికి, ప్రకాశం జిల్లా కేంద్రానికి రెండు జిల్లా కేంద్రాలకు అతి సమీపంలో ఈ ప్రాంతం ఉంది. కేంద్రప్రభుత్వం జాతీయ జలరవాణా మార్గాల్లో ఒకటిగా పేర్కొన్న బకింగ్ హామ్ కాలువ వల్ల దేశీయ జలమార్గాల అభివద్ధికి ఎంతో దోహదం చేస్తోంది. దేశ, అంతర్జాతీయ రవాణా వ్యవస్థ ద్వారా దక్షిణాసియా, చైనా, మధ్య తూర్పు దేశాలకు సరుకు రవాణా చేయడానికి అనువుగా ఈ మార్గం ఉంది. ఇక్కడ సముద్ర మట్టం లోతు, స్థిరమైన ఇసుక, అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. ఆక్వా సాగు, ఉప్పు సాగు, రెండు జిల్లాల పరిధిలో ఉన్న గ్రానైట్ పరిశ్రమలు ఇందుకు ఆశాజనకంగా ఉన్నాయి. దేశ విదేశాలకు ఎగుమతులకు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుతో అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ ఓడల తయారీ పరిశ్రమ, పోర్టు అభివద్ధి జరిగితే ఇక్కడ నుంచి ప్రసిద్ధి గాంచిన గ్రానైట్ ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు మెండుగా ఉంటాయి. వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. మోటుపల్లి, చిన్నగంజాం తీర ప్రాంతంలో ప్రజల చిరకాల స్వప్నంగా ఉన్న ఓడల తయారీ పరిశ్రమ నిర్మాణానికి కేంద్రం సర్వే జరిపి అనుమతులు ఇవ్వాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

మహాగర్జనకు తరలిన మాలలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

గుంటూరులో మాలల మహాగర్జన బహిరంగ సభకు సంతనూతలపాడు నుంచి మాల మహానాడు నాయకులు ఆదివారం తరలివెళ్లారు. మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మార్పుడి అంజయ్య, ఇస్తర్ల శ్రీనివాసరావు, సంకే సుబ్బారావు, కారుమంచి నాగరాజు తరలివెళ్లారు.

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాత, భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది డి సందీప్, పి ఇమ్మానుయేలు, ఎం శివకుమారి, పాఠకులు పాల్గొన్నారు.

టెన్నిస్ కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక కమలా హైస్కూల్ (సిబిఎస్ఇ)లో బాస్కెట్ బాల్ కోర్టు, లాన్ టెన్నిస్ బాల్ కోర్టులను మర్కాపురం వన్‌టౌన్ ఎస్ఐ ఎం సైదుబాబు, మార్కాపురం టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ ఎం రాజమోహన్‌రావు ఆదివారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు గేమ్స్‌ని ప్రోత్సహిస్తున్న కమలా విద్యా సంస్థల కరస్పాండెంట్ పెనుగొండ పవన్‌కుమార్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కమలా హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ రంజన్, పి.డి. ఎస్ రజనీష్, ఎస్ శ్రీకాంత్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి స్ఫూర్తితో ముందుకు..

(మొదటిపేజీ తరువాయి)

స్వాతంత్ర్యంతో పాటే దళితులకు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛ రావాలని అప్పట్లోనే పొట్టి శ్రీరాములు అభ్యుదయ భావంతో ఆలోచించి దళితులకు ఆలయ ప్రవేశం దిశగా కషి చేశారని కొనియాడారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలంటూ ఆయన చేసిన కషితోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. అదే పునాదిగా దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని ముందుకి తీసుకువెళ్లి రాష్ట్రం సర్వతోముఖాభివద్ధి చెందేలా స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంటును రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఆయన గుర్తుంటారన్నారు. పొట్టి శ్రీరాములు సేవలు, త్యాగాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమాలలో డిఆర్ఓ బి.చినఓబులేసు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అంజల, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, డీఈవో కిరణ్‌కుమార్, స్టెప్ సిఈఒ శ్రీమన్నారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'కందుల'కు సత్కారం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు ఆదివారం సత్కరించారు. మార్కాపురం మండలంలోని ఎనిమిది నీటి సంఘాలను ఎమ్మెల్యే కందుల చాకచక్యంగా వ్యవహరించి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం రైతుల్లో కలహాలు లేకుండా చేశారని మార్కాపురం-1 నీటి సంఘం అధ్యక్షులు దగ్గుల శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా 'చెట్లతో చెలిమి' పుస్తకావిష్కరణ సభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) ఆధ్వర్యంలో డాక్టర్ కందేపి రాణీప్రసాద్ రచించిన బాలల సైన్స్ వ్యాసాల సంపుటి "చెట్లతో చెలిమ" పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక ఎం.సి.ఏ భవన్, దేవుడు చెరువు రోడ్డులో ఆదివారం ఉదయం పది గంటలకు నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. డ్వామా జిల్లా విజిలెన్స్ అధికారి పాకల ఝాన్సీరాణి చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే చెట్లు గురించి చక్కని విజ్ఞాన దాయకమైన, బాలలకు ఉపయోగపడేలా వ్యాసాలను రాసి పుస్తక రూపంలో తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని రచయిత్రిని అభినందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ మానవ మనుగడకు, జీవవైవిధ్యానికి ప్రధాన కారణమైన చెట్ల గురించి రాణీ ప్రసాద్ రాసిన వ్యాసాలు అందరికీ ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తాయని తెలిపారు. నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, పుస్తక రచయిత్రి రాణీ ప్రసాద్, ప్రరవే జాతీయ కమిటీ సభ్యురాలు పి రాజ్యలక్ష్మి, విశిష్ట



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

అతిథులుగా కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, ఎక్స్ ఎంపీపీ నాళం నరసమ్మ మాట్లాడారు. అనంతరం ఆహ్వాన 'కవి సమ్మేళనం' జరిగింది. తర్వాత అతిథులను, కవులను ఘనంగా సత్కరించారు. ఈ సభలో పిన్ని వెంకటేశ్వర్లు బీరం అరుణ, గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్, ప్రజానాట్యమండలి షరీఫ్ ఎం సూర్యకుమారి, తన్నీరు బాలాజీ, మిడసల మల్లికార్జునరావు, పరాంకుశం కృష్ణవేణి, శ్రీరామచంద్రుని లక్ష్మి, డివిఎస్ రామాచార్యులు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,
అద్దంకి.

O.S.No: 13/2013

Between :
తాటి సుప్రజ ..... వాది
మరియు
తాటి పెద్దబ్బాయి & 9 ఇతరులు .... ప్రతివాదులు

To
1) దూళిపాళ్ల వెంకటరమణ **(9వ ప్రతివాది)**
W/o వెంకటేశ్వర్లు.
2) కోయి హరిబాబు (10వ ప్రతివాది)
S/o ఆదినారాయణ.
9 & 10 ప్రతివాదులు R/o తాటివారిపాలెం హమ్లెట్ ఆఫ్ బొల్లాపల్లి (గ్రామం), మార్టూరు (మండలం) బాపట్ల (జిల్లా) అద్దంకి(DMC)

పై నంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు జారీ అగునట్లుగా పైకోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల31-12-2024 తేదిన మీరు గానీ, మీ తరఫు వకీలు గానీ పైకోర్టు ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకునేది.

వాయిదా తేది : **31-12-2024**

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

అద్దంకి
తేది:**14-12-2024** ఇట్లు
అడుసుమల్లి నాగార్జునరావు
వాది తరుపు న్యాయవాది, అద్దంకి

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి-సింగరాయకొండ

చోరీ కేసుల్లో నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో సిఐ సిహెచ్ హజరత్తయ్య వివరాలు వెల్లడించారు. కందుకూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన కట్ట మధుబాబు సింగరాయకొండ పరిధిలోని సుందర్ నగర్‌లో తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న రెండు ఉంగరాలు, ఒక జత కమ్మలు చోరీ చేశాడు. యజమానురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ బి.మహేంద్ర విచారణ చేపట్టి ప్రత్యేక బృందం, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని అరెస్టు చేశారు.

వ్యసనాలకు బానిసై..

నిందితుడు వ్యసనాలకు బానిసై డబ్బుల కోసం దొంగతనాలు చేస్తుంటాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ కేసులోనే కాకుండా కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్, కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా దొంగతనాలకు పాల్పడ్డట్లు కేసులు నమోదయ్యాయి. తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి నేరాలకు పాల్పడుతుంటాడు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.మహేంద్ర, ఏఎస్ఐలు మహబూబ్‌బాషా, శేషారెడ్డి, తిరుపతిస్వామి, సుమన్‌లను ప్రత్యేకంగా అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ హజరత్తయ్య

బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్టు

ఒంటరిగా వెళ్తున్న వాహనదారులను లిఫ్ట్ అడిగి వారిని చంపుతానని బెదిరించి, వాహనాలను తీసుకెళ్లి తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్న ఇద్దరు రౌడీ షీటర్లను పోలీసులు అరెస్టు చేశారు. సిఐ హజరత్తయ్య వివరాల మేరకు.. రాపూరి వెంకటేశ్వర్లు కూలి పనుల నిమిత్తం బైక్‌పై ఉలవపాడు నుంచి సింగరాయకొండకు వస్తున్నాడు. జివిఆర్ ఫ్యాక్టరీవద్ద రౌడీ షీటర్ కొల్లా సాయిచరణ్ బైకును ఆపి డాక్టర్ శివరామిరెడ్డి ఆసుపత్రి వద్దకు తీసుకుపోవాలని కోరాడు. అక్కడ పసుపులేటి శ్రీకాంత్‌తో కలిసి వెంకటేశ్వర్లును బెదిరించి అతని వద్ద ఉన్న పల్సర్ బైకును తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి రౌడీ షీటర్ కొల్లా సాయిచరణ్‌ను, పసుపులేటి శ్రీకాంత్‌ను అరెస్టు చేశారు. నిందితుడి నుంచి బైకును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ కందుకూరు కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఆయన తెలిపారు.



ఏటీఎంను పరిశీలిస్తున్న అధికారులు

ఏటీఎంలో చోరీకి విఫలయత్నం

మెషీన్‌ను గుణపంతో పగులకొట్టిన దుండగుడు

ప్రజాశక్తి-కొండపి

కొండపి స్టేట్ బ్యాంక్ ఏటీఎంను శనివారం అర్ధరాత్రి దొంగలు పగలకొట్టి చోరీకి ప్రయత్నించారు. ఏటీఎం మెషీన్‌ను గుణపాలతో ధ్వంసం చేశారు. చోరీకి ప్రయత్నిస్తున్న సమయంలో బీట్ కానిస్టేబుల్స్ గమనించి వెంటడగా దొంగ పరారయ్యాడు. ఏటీఎంలో నగదు చోరీ కాలేదని ఏటీఎం కొంత మేర ధ్వంసమైందని పోలీసులు తెలిపారు. ఏటీఎంలోకి దుండగులు ప్రవేశించగానే బ్యాంకు సిబ్బంది పోలీసులను అలర్ట్ చేయడంతో నగదు సేఫ్‌గా ఉందని సిబ్బంది తెలిపారు. క్లూస్ టీమ్‌కు సమాచారం ఇవ్వగా వెంటనే వారు వచ్చి వేలిముద్ర సేకరణ చేపట్టారు. వెంటనే కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. కొండపిలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

విజేతలకు ఎమ్మెల్యే బిఎన్ అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

నీటి సంఘాల ఎన్నికలలో గెలుపొందిన విజేతలను సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ అభినందించారు. ఆదివారం ఒంగోలులోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి సేవ చేసే భాగ్యం మీ మీద ఉందని, రైతులకు నీరు అందేలా కృషి చేయాలన్నారు. సందర్భంగా విజేతలను అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కాట్రగడ్డ రమణయ్య, గొల్లపూడి సుబ్బారావు, ఉన్నం సుబ్బారావు, జి రాఘవరావు, కూరాకుల కరుణాకర్ రెడ్డి, పాలడుగు వెంకట నారాయణ, పుట్టశ్రీనివాసరావు, వేల్పుల శ్రీను పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్

ప్రజాశక్తి-అద్దంకి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అద్దంకి మండల కమిటీ డిమాండ్ చేసింది. సిఐటియు మండల విస్తృత సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో జి.శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ పాల్గొని మాట్లాడుతూ, గత ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ ప్రభుత్వమైనా హామీలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యంగా స్కీము వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. రాజకీయ వేధింపులు మానుకోవాలన్నారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనికి తగ్గ వేతనం ఇవ్వటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రాబోయే కాలంలో కార్మిక వర్గాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందన్నారు. దీనికి బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వమే వహించాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి.తిరుపతిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వర్కర్స్ నాయకులు పి.ఆదాం, ఉసురుపాటి సామేలు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మనోలత, మిడ్‌డే మీల్స్ వర్కర్స్ కోటేశ్వరమ్మ, ఆశా వర్కర్స్ ధనమ్మ, రజిని, ఫ్రూట్ వెడర్స్ నాయకులు ఆర్.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



చిన బాబును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

మాజీ సర్పంచ్‌కి ఎమ్మెల్యే ఏలూరి పరామర్శ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఏఎంసీ మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ బాబు సోదరుడు రాజుపాలెం మాజీ సర్పంచ్ జాష్టి గోపాలకృష్ణ (చినబాబు)ను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. ఇటీవల నరసరావుపేట సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో చినబాబు తీవ్ర గాయాల పాలయ్యాడు. హైదరాబాద్‌లో చికిత్స అనంతరం స్వగృహానికి రాగా ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి ఆయన గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. విశ్రాంతి తీసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ బాబు, టిడిపి నాయకులు కోటపాటి సురేష్, పెంటేల శ్రీను తదితరులు ఉన్నారు.

'ఉపాస్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని మరిచెట్లపాలెంలో కార్తికేయ పాలీక్లినిక్ వైద్యులు జే.శివకృష్ణ ఆధ్వర్యంలో ఒంగోలు ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఒంగోలు లయన్స్ క్లబ్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉపాస ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చావల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన శివకృష్ణను అభినందించారు. సందర్భంగా 260 మంది రోగులను పరీక్షించారు. శిబిరంలో ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాపతి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ జి.శ్రీనివాస్ వైద్య సేవలు అందించారు.



మర్రిచెట్లపాలెంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



తూర్పుకొప్పెరపాడులో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కట్టావారిపాలెంలో 40 మందికి వైద్య పరీక్షలు

కొండపి: మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సంస్థ మన ఊరి ఆరోగ్య వికాసం ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించి 40 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు. ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యులు డా.కంకణాల కష్ణ మోహన్ మరియు ఆసుపత్రి సిబ్బంది శిబిరంలో పపాల్గొన్నారు. డా.కష్ణ మోహన్ మాట్లాడుతూ బి.పి,షుగరు వ్యాధులు మామూలు వ్యాధుల వలె జబ్బులు కాదనీ శరీరంలో కొన్ని గ్రంధులు సరిగా పనిచేయక పోవడం మరియు ఇతర సాంకేతిక కారణాల వలన ఏర్పడే మెటబాలిక్ లోపాలని అన్నారు. 40 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు అప్పుడప్పుడు షుగరు,బిపి పరీక్షలు చేయించుకుని రోగ నిర్ధారణ చేయించు కోవడం ముఖ్యమని అన్నారు. అశ్రద్ధ చేస్తే ముప్పు తప్పదనీ,అందరూ ధ్యానం, యోగ వంటివి సాధన చేస్తూ ప్రశాంత జీవితం అలవాటు చేసుకోవాలని అన్నారు. దీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ,మందులు వాడటం ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, వీరమోసు మస్తాన్ రావు,మానికొండ వెంకటేశ్వర్లు, ఆరోగ్య భవనం దాత శ్రీ గుంటుపల్లి కోటయ్య గ్రామ ప్రజలు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

తూర్పుకొప్పెరపాడులో కంటి వైద్యశిబిరం

వంగులూరు: మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 103 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ సహకారంతో శంకర్ నేత్రాలయ వైద్యులు కంటి పరీక్షలు చేశారు. 103 మందికి పరీక్షలు చేయగా వారిలో 45 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని నిర్ణయించారు. 18 మందిని హాస్పిటల్‌కు తరలించారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి రూన్సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అబోలి, డాక్టర్ సిద్ధార్థ, క్యాంప్ మేనేజర్ లోకనాథ్ శ్రీనివాసరావు, గొట్టిపాటి యూత్ సభ్యులు, శంకర్ కంటి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు



జనార్ధన్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

జనార్దన్‌కు ఎమ్మెల్యే కొండయ్య పరామర్శ

ప్రజాశక్తి - చీరాల

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న టిడిపి సీనియర్ నాయకులు కొతవరపు జనార్దన్‌ను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పరామర్శించారు. ఈ నెల 13వ తేదీన ఒంగోలు నుంచి చీరాలకు జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఆయనను చల్లారెడ్డి పాలెం పంచాయతీ సమీపంలో గేదెలు దాటి చేయటంతో తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కొండయ్య వైద్యులతో జనార్దన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానన్నారు.

సౌకర్యాలకు నోచని జగనన్న కాలనీ

వర్షం కురిస్తే అడుగు వేయలేని పరిస్థితి

ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

పట్టించుకోని అధికారులు, పాలకులు

ప్రజాశక్తి-బాపట్ల

కనీస వసతులు లేక జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు అల్లాడుతున్నారు. కాలనీలో అంతర్గత రహదారులు వేయకపోవడంతో వర్షం కురిస్తే మోకాళ్ల లోతు నీళ్లలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్యాడిసన్ పేట, మూలపాలెం వెళ్లే మార్గం, బెతనీ కాలనీ ప్రాంతాల్లో 3,500 మంది నిరుపేదలకు సెంటున్నం ˘చొప్పున నివేశన స్థలాన్ని పంపిణీ చేశారు. గృహాలు నిర్మించుకోకపోతే నివేశన స్థలాల పట్టాలు వెనక్కి తీసుకుంటామని అప్పట్లో మున్సిపల్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు నానా హంగామా చేశారు. వాళ్ల ఒత్తిడికి తట్టుకోలేక నిరుపేదలు సైతం అప్పులు చేసి జగనన్న కాలనీల్లో కొన్ని గృహాలు నిర్మించుకున్నారు. మరికొన్ని వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయి. అద్దె ఇళ్లలో ఉంటున్న వారు అద్దె చెల్లించుకోలేక ఆయా కాలనీల్లోనే కాపురాలు ఉంటున్నారు. ప్రధానంగా ప్యాడిపేట కాలనీలో అయితే సరైన రోడ్లు లేక వర్షం కురిస్తే మోకాలు లోతు నీళ్లలో గూటికి చేరాల్సి వస్తోంది. దీనికి తోడు త్రాగునీటి సౌకర్యం లేదు. రోడ్లు పూర్తిగా నీట మునిగాయి. మురుగునీటిలో, విష పురుగులతో భయపడుతూ కాలం గడుపుతున్నామని జగనన్న కాలనీవాసులు వాపోతున్నారు. ప్యాడిసన్ పేట కాలనీ ని ఆనుకొని జాతీయ రహదారి ఎత్తుగా ఉండడంతో రోడ్డుపై కురిసిన వర్షపు నీరు కాలనీలోకి చేరుతుంది. వర్షపు నీరు పారుదల అయ్యే సౌకర్యం లేదు. ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద నీరు జగనన్న కాలనీలో చేరి బయటికి పోయే మార్గం లేక పట్టించుకునే నాథుడు లేక కాలనీవాసులు కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో దుర్భరంగా జీవితాలను నెట్టుకొస్తున్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన గృహాలకు సంబంధించి ప్రస్తుత పాలక ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వం చివరి దశలో 1,050 ప్లాట్లు ఉన్న మూలపాలెం జగనన్న కాలనీకి జలజీవన్ మిషన్ పథకం కింద ఉప్పరపాలెం ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి త్రాగునీటి కోసం పైప్ లైన్లువేసి వదిలేశారు. 600 పై చిలుకు ప్లాట్లు ఉన్న బేతనీ కాలనీలో రహదారి నిర్మాణాల కోసం కీవాల్స్ నిర్మించారు. రహదారుల నిర్మాణం చేపట్టలేదు. 1864 ప్లాట్లు ఉన్న ప్యాడిసన్ పేటలో రోడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ప్రజలకు ట్యాంకర్ల ద్వారా పురపాలక సంఘం అరకొరగా త్రాగునీటిని సరఫరా చేస్తోంది. అది గాక ప్యాడిసిన్ పేట కాలనీకి మూడు వైపులా పంట పొలాలు ఉండడంతో పొలాల్లో నుంచి విష సర్పాలు కాలనీలోకి చేరి ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయి. కాలనీలో అప్పట్లో మెరక తోలించకపోవడంతో కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోని జగనన్న కాలనీలకు చుట్టుపక్కల వ్యవసాయ భూములు ఉండటంతో యేడాదిలో 8 నెలలపాటు వర్షం వరద నీటి తాకిడికి గురవుతూనే ఉన్నాయి.

కాలనీలను వర్షపు నీరు వదలడం లేదు. దీనికి తోడు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా నీరు నిలిచిపోయింది. వర్షపు నీరు, వరద నీరు బయటకు వెళ్లేందుకు ఎటు వంటి మురుగు కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో కాలనీలో నిలిచి ఉన్న మురుగునీరు దుర్గంధం వెదజల్లుతుంది. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సరఫరా కల్పించి, రోడ్ల నిర్మాణం, మురుగు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



బురదమయంగా మారిన కాలనీ



కాలనీలో అధ్వానంగా ఉన్న రహదారి



రోగులకు మందులు అందజేస్తున్న సిబ్బంది

ఎన్ఆర్ఐ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఎన్ఆర్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్యర్యంలో జువ్వలపాలెం పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. 120 మంది వైద్యులు, 200 మంది సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో 1200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్డియాక్ ఎకో, అల్ట్రాసౌండ్, రక్త పరీక్షలును చేసి రూ.4 లక్షల విలువైన మందులను రోగులకు అందించినట్లు వైద్యులు తెలిపారు. తక్కువ సమయంలో ఏర్పాటు చేసిన ఈ క్యాంపు విజయవంతంగా ముగిసిందని, ప్రతి విభాగం ఈ క్యాంపు విజయానికి పాటుపడిందన్నారు. మాజీ ఘార్ఖండ్ ఐజి మండల విష్ణువర్ధన్ తన ప్రాంతంలో పేదవారికి ఉచిత వైద్యం అందించాలని దృక్పథంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడ జరిగిందని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, సీనియర్ రేడియాలజీ వైద్యులు డాక్టర్ అంకమరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవి కరణ్, నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, వేములపల్లి రాఘవేంద్రవు పాల్గొన్నారు.



కూరగాయలు అమ్ముతున్న దృశ్యం

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో మేలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, ఆకు కూరలు తినడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలని ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ పట్టపు ఇందిరా పేర్కొన్నారు. కొత్తపట్నం బీచ్ రోడ్డులో ప్రకృతి వ్యవసాయంతో పండే కూరగాయలు, ఆకుకూరలు, గానుగ ఆయిల్ విక్రయించే స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆదివారం కెమికల్ లేకుండా పండిన ప్రకృతి వ్యవసాయ కూరగాయలను అందజేస్తామని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. కూరగాయలు, ఆకుకూరలు వంటివి తినడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అనేక రకాల జబ్బులను అరికట్టవచ్చని తెలిపారు. ఆరోగ్యంతో పాటు వాతావరణ కాలుష్యం కాకుండా అరికట్టవచ్చని తెలిపారు. పెరటిలో మొక్కలు తీసుకొని వాటి ద్వారా వచ్చే ఆకుకూరలు, కాయగూరలు తినాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నరసింహులు, రెడ్డప్ప, సిఆర్పీలు వసంత, జహీదా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అమృతలూరు

అమృతలూరు గ్రామంలోని పేద విద్యార్థిని ఆళ్ల లాస్యశ్రీకి అమర్తలూరు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గొట్టిపాటి భాను గంగాధర్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులు దాతను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమర్తులూరి బాబురావు, ప్రభాకర్ రావు, చిరువోలంక రామచంద్రరావు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి

సాగునీటి సంఘాలు దోహదం

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి-బాపట్ల

రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి సాగునీటి సంఘాలు ఎంతగానో దోహదపడతాయని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం సాగునీటి సంఘాలను నిర్వీర్యం చేసి వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసిందన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని 22 మంది సాగునీటి సంఘాల అధ్యక్షులు మరో 22 మంది ఉపాధ్యక్షులకు శనివారం ఎన్నిక సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పంట కాలువలు, మురుగు కాలువలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించి రైతుల ఎదుర్కనే సాగునీటి, వరద ముంపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఐదేళు ˍగా మరమ్మతులు నోచుకోని పంట కాలువలు మురుగు కాలువల మరమ్మత్తులు నిర్వహించి రైతులకు సాగునీటి సంఘాల వెనుదన్ను గా నిలుస్తాయన్నారు. తెలుగుదేశం ఏర్పడ్డాక సాగునీటి సంఘాలు ఎన్నికలు ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ముక్కామల శివ, అఫ్జల్, సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.



సాగునీటి సంఘం కమిటీలతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

జూనియర్ బాలికల కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రకాశం జిల్లా జూనియర్ బాలికల కబడ్డీ జట్టును శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎంపిక చేసనట్లు ప్రధానోపాధ్యాయులు డివిఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ జట్టు 50వ ఆంధ్రరాష్ట్ర అంతర్ జిల్లాల జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనున్నట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావు, సెక్రెటరీ పూర్ణ చంద్రరావు తెలిపారు. ఈ సెలక్షన్స్ ప్రక్రియను ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.శ్రీనివాస రావు, జాయింట్ సెక్రెటరీలు పిల్లి హజరత్తయ్య, ఎండి.హజీరా బేగం, కార్యవర్గ సభ్యులు కె.శ్రీలక్ష్మి పర్యవేక్షించారు. వీరు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో ఈ నెల 22వ నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



పోటీలకు ఎంపికైన జిల్లా కబడ్డీ జట్టు

ఎంపికైన జట్టు: వి.అర్చన, కె.భూమిక, కె.నందిని, కె.విజయలక్ష్మి, కె.త్రిగుణ, కె.సిపోరా, వి.కార్తీక, పి.స్వాతి, వి.ధనలక్ష్మి(పాకల), కె.నిరీష (కరేడు), కె.పుష్ప, కె.గాయత్రి(వేటపాలెం), డి.హాసన్‌బీ (మార్కాపురం), డి.జోష్న ప్రియ (వైడి.పాడు), ఎ.సాయిలత (చీమకుర్తి)లు ఎంపికైనట్లు తెలిపారు.



సురేష్ బాబును అభినందిస్తున్న నిర్వాహకులు

సురేష్ బాబుకు అభినందనలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా కొంజేటి వెంకట సురేష్ బాబు ఎంపికయ్యారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మధురైలోని తమకం కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన ది లెజెండ్స్ ఐకాన్ కార్యక్రమంలో సురేష్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ తన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. అందరితో కలిసి వాసవి క్లబ్స్ ఎదుగుదలకు నిత్యం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కొంజేటి వెంకట సురేష్ బాబును ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ రాజా, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అమరా వేణు, జిల్లా అధికారి తాటికొండ ప్రసాదు, సురేష్ బాబుకు అభినందనలు తెలిపారు.

చిన్నారికి మంత్రి స్వామి ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం తాటాకుల పాలెం గ్రామంలో రాజారవు బ్రహ్మానందం కుమార్తె వర్షిణి పుష్పాలంకరణ వేడుకలో మంత్రి స్వామి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మంత్రి వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, నరసారెడ్డి తదితరులు ఉన్నారు.

మార్కాపురం జిల్లాను ప్రకటించాలి

సిపిఎం జిల్లా మహాసభల్లో ఏకగ్రీవంగా తీర్మానం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని బూచేపల్లి కల్యాణమండపం (సీతారాం ఏచూరి నగర్)లో నిర్వహించిన సిపిఎం జిల్లా మహాసభల్లో పలు తీర్మానాలను ఆమోదించారు. మార్కాపురం జిల్లాను ప్రకటించి నిధులు కేటాయించాలని తీర్మానించారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు

- పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నిధులు కేటాయించి, వచ్చే ఖరీఫ్‌కి నీరు విడుదల చేయాలి.
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి.
- గ్రానైట్, డిజైన్ ప్లేట్ పరిశ్రమను సంక్షోభం నుంచి కాపాడి కార్మికుల ఉపాధిని నిలబెట్టాలి.
- సంక్షోభంలో వున్న వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.
- కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించాలి.
- పంటలకు కనీసం మద్దతు ధరలు ప్రకటించి, రుణ విమోచన చట్టం, రైతాంగ సమస్యలు పరిష్కరించాలి.
- పట్టణాల్లో పౌర సమస్యలను పరిష్కరించి, ఇళ్ల స్థలాలు ,టిడ్కో ఇళ్ళు ఇవ్వాలి. పన్నుల భారం తగ్గించాలి .
- వత్తుల రక్షణ ,వత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- దళిత ,గిరిజన, బలహీన వర్గాల మైనార్టీలపై దాడులను అరికట్టాలి .
- మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, హింస, అత్యాచారాలను అరికట్టాలి.
- ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. విద్య రంగంలోని సమస్యలు పరిష్కరించాలి.
- యజమానులు సమస్యలు పరిష్కరించాలి .
- జిల్లా పారిశ్రామిక అభివద్ధికి తగిన చర్యలు చేపట్టాలి.
- కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలి .
- నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలి.
- ఫ్లోరిన్ మహమ్మారి నుంచి జిల్లా ప్రజలు కాపాడాలి. నీటి వ్యాపారాన్ని అరికట్టి ప్రభుత్వమే రక్షిత తాగునీరు సరఫరా చేయాలి.
- అర్హులైన మహిళలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలి.
- పెరుగుతున్న నిత్యావసరాల ధరలు అదుపు చేయాలి.
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యను పరిష్కరించాలి.
- విద్యుత్ ఛార్జీలు, సర్దుబాటు చార్జీలు భారాన్ని తగ్గించాలి. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆపాలి .
- విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడి,ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయాలి.
- ఒంగోలు డెయిరీని పునరుద్ధరించాలి, సహకార రంగాన్ని కాపాడాలి.
- జిల్లాలో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలి. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రచారం చేయాలి.
- దళితుల సమస్యలు పరిష్కరించాలి .
- గిరిజనుల సమగ్ర అభివద్ధికి చర్యలు చేపట్టాలి.
- ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కరించాలి.
- మతోన్మాదాన్ని వ్యతిరేకించి లౌకికవాదాన్ని కాపాడేందుకు సమిష్టిగా పోరాటాలు చేయాలి.
- మార్కాపురంలో నిలిపివేసిన మెడికల్ కళాశాల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి.
- సాంస్కృతి రంగాన్ని అభివద్ధి చేయాలి.
- జనాభా ప్రాతిపదికన కోర్టులు ఏర్పాటు చేయాలి .కోర్టుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి .
- కనిగిరి నియోజకవర్గంలో పిసిపల్లి మండలంలో ఇంటింటికీ సాగర్ నీటిని అందించాలని తీర్మానాలను మహా సభలో ఏకగ్రీవంగా ఆమోదించారు.



సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య సేవలను కొనియాడుతూ పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు



ముప్పరాజు కోటయ్య, తన్నీరు సుబ్బారావు

భూపోరాట యోధులు

ప్రజాశక్తి-జరుగుమల్లి

జరుగుమల్లి మండలం, చింతలపాలెం గ్రామంలో అప్పటి రెవెన్యూ, ఫారెస్ట్ మంత్రి అయిన నలమోతు చెంచురామనాయుడు ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమి 720 ఎకరాలను జరుగుమల్లి, చింతలపాలెం గ్రామాలకు చెందిన 1500 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ భూపోరాటానికి సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య, తన్నీరు సుబ్బారావు నాయకత్వం వహించి, ముందుండి పోరాడారు. ఈ నాయకులిద్దరిపై కక్ష గట్టిన మంత్రి ఎలాగైనా వీరిని చంపాలని కుట్ర పన్నారు. ఈ కుట్రకి పోలీసులను, అధికారులను మంత్రి ఉపయోగించుకొని కోటయ్య, సుబ్బారావులను అనేక వేధింపులకు గురిచేశారు. పేద ప్రజల్లో ముప్పరాజు కోటయ్య, టి. సుబ్బారావు మంచి గుర్తింపు పొందారు.

ముప్పరాజుపాలెంలో మంత్రి పర్యటన

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని ముప్పరాజుపాలెం గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. తొలుత ఇటీవల మృతి చెందిన మట్టిపాటి రామసుబ్బయ్య కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, టిడిపి వసంతరావు,మన్నెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నూతన కార్యవర్గం

ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి- ఒంగోలు

విశాఖపట్నం పాండురంగపురంలోని ఆఫీసర్ క్లబ్‌లో ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, గీతం మెడికల్ కళాశాల డాక్టర్ ఎంవివి. మురళీ మోహన్ మాట్లాడుతూ కమ్యూనిటీ మెడిసన్ చదివే పీజీ విద్యార్థుల విద్యా ఉన్నతికి వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అసోసియేష్ సెక్రటరీ, ఒంగోలు ప్రభుత్వ వైద్యశాల కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. తిరుమల మాట్లాడుతూ ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ తరపున పీజీ విద్యార్థులకు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ అప్పలనాయుడు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కె. ప్రసాద్, జాతీయ జాయింట్ సెక్రటరీ పిజె.శ్రీనివాస్, ట్రెజరర్ గంటా శ్రీనివాస్, డాక్టర్‌కృష్ణబాబు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శరత్, డాక్టర్ సాకేత్, డాక్టర్ పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక టెక్నాలజీతో..

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

రమేష్ ఆస్టర్ హాస్పిటల్స్ డైరెక్టర్ పోతినేని రమేష్‌బాబు

ప్రజాశక్తి- ఒంగోలు

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రకాశం, కష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి చీఫ్ కార్డియాలజిస్ట్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు తెలిపారు. ఒంగోలులో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఒంగోలులో ప్రస్తుతం ఉన్న 200 పడకల సామర్థ్యానికి అదనంగా మరో 100 పడకల సౌకర్యాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రైవేట్ రంగంలో జిల్లాలోనే అతి పెద్ద హాస్పిటల్ గ్రూప్‌గా నిలిచిన తమ ఆసుపత్రి, ప్రజల ఆరోగ్య రక్షణలో నిరంతరం అంకితభావంతో పనిచేస్తోందని చెప్పారు.

త్వరలో ఎకానమీ, ఆరోగ్యశ్రీ సేవలు

డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవలు మరియు ఆరోగ్యశ్రీ సేవలు తమ వైద్యశాలలో ప్రారంభించనున్నట్లు డాక్టర్ రమేష్‌బాబు తెలిపారు. దీంతో పేద మరియు మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ పోతినేని రమేష్ బాబు

పిల్లలకు మరియు పెద్దలకు ఆధునిక గుండె వైద్య సేవలు

భవిష్యత్ ప్రణాళికలలో భాగంగా పిల్లలకు గుండె చికిత్సలు, గుండె బైపాస్, కవాట మార్పిడి శస్త్రచికిత్సలు మరియు ఆధునిక గుండె ఎలక్ట్రోఫిజియాలజీ సేవలను ఒంగోలు ప్రజలకు అందించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యాచరణతో ఆసుపత్రి, తక్కువ ఖర్చుతో అధునిక వైద్య సేవలు అందించే హాస్పిటల్‌గా నిలుస్తుందని డాక్టర్ రమేష్‌బాబు తెలిపారు.

రమేష్‌క్లైడ్ డాక్స్, టెలి ఐసియు తాజా ప్రాజెక్టులు

రమేష్ క్లౌడ్ డాక్స్ మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలో టెలి ఐసియు సేవలను ప్రారంభించనున్నట్ల తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సూపర్ స్పెషాలిటీ వైద్య సలహాలను అందు బాటులోకి తీసుకురాబతున్నట్లు డాక్టర్ రమేష్‌బాబు తెలిపారు.

టెలి ఐసియు మరియు 5జి అంబులెన్స్ సేవలు

ఒంగోలు ఐసియులోని క్రిటికల్ కేర్ పేషెంట్లను విజయవాడలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటల పాటు నిపుణుల పరిశీలనలో ఉంచే సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు డాక్టర్ రమేష్ తెలిపారు. 5జిఅంబులెన్స్‌ల ద్వారా రోగి తరలింపు సమయంలో రియల్ టైమ్ మానిటరింగ్ అందుబాటులోకి తెచినట్లు డాక్టర్ రమేష్ తెలిపారు. ఇది మరణాల రేటును గణనీయంగా తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.



ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా జడ్జి భారతి

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి - దర్శి

ఖైదీలు సత్ప్రవర్తన కలిగి మంచిగా మారాలని జిల్లా జడ్జి భారతి అన్నారు. స్థానిక సబ్ జైల్లో ఆదివారం న్యాయవిజ్ఞాన సదస్సు జైలర్ వెంకటరమణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైదీలు న్యాయం పొందలేనప్పుడు నేరుగా చెప్పుకోవచ్చని పేర్కొన్నారు. ఖైదీల వసతుల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దర్శి సీనియర్ సివిల్ జడ్జి శివశంకర్‌రెడ్డి, డిఎల్ఎస్ఎ కార్యదర్శి శ్యాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకలో కైపు వెంకటకృష్ణారెడ్డి

శివాజీనగర్‌లో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని శివాజీ నగర్‌లోని క్రీస్తు మార్గం మినిస్ట్రీస్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఉత్సాహంగా ఆదివారం నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి ఆర్గనైజ్ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ పౌల్ వెంకటేశ్వర్లు, బ్రదర్ నరేంద్ర, పాస్టర్ రాజులు అతిథులుగా పాల్గొన్నారు. క్రిస్మస్ సందేశాన్ని పంచుకున్న పాస్టర్ పౌల్ వెంకటేశ్వర్లు క్రీస్తు బోధనలను చర్చించారు. ఆయన క్రీస్తు జన్మం, జీవితంలోని విలువలను ప్రజలతో పంచుకుంటూ ప్రేమ, శాంతి, సహనంతో జీవించాలని సూచించారు. బ్రదర్ నరేంద్ర, పాస్టర్ రాజు తమ ఆత్మీయ సందేశాలను అందించి, క్రైస్తవ బోధనల సారాంశాన్ని వివరించారు. సెమీ క్రిస్మస్ అనంతరం అందరికీ భోజన విందు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజల నుండి భారీ స్పందన లభించడంతో పాటు 150 మందికిపైగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల నాయకులు శ్రీరామిరెడ్డి, సురేష్, దానియేలు, చెన్న రెడ్డి, జనార్ధన్, ప్రసాద్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17న పెన్షనర్ల దినోత్సవం

విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాదుల్లా

ప్రజాశక్తి - పొదిలి

ఈనెల 17న మంగళవారం పెన్షనర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ బాదుల్లా, మదార్‌వలి తెలిపారు. తాలూకాలోని పెన్షనర్లు అందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి పొదిలి ఉప ఖజానాధికారి బి చంద్రశేఖరరావు, మాజీ సబ్ ట్రెజరీ అధికారి ఎవిఎస్ఎస్ ప్రసాద్ హాజరవుతారని తెలిపారు. 75ఏళ్లు నిండిన పెన్షనర్లకు సన్మానం ఉంటుందన్నారు. పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దర్శి : ఈ నెల 17న జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవం నిర్వహించనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆర్ వెంకటరెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం 10గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. దర్శి సబ్‌ట్రెజరీ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులంతా హాజరు కావాలని కోరారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు ఎనలేనివి

శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి - కనిగిరి

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం చేసిన సేవలు తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువ లేరని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా బొడ్డు చావిడి సెంటర్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు కనిగిరి ప్రాంతం వారు కావటం మనమంతా ఎంతో గర్వపడాలని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని తీసుకొని కనిగిరి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఆయన పోరాటం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వివిఆర్ మనోహరరావు, ఐవి నారాయణ, కొలిపర్తి మారుతి, ఓలేటి చిన్న, రంగా, కొప్పరపు సత్యాలు, ఎవిఎస్ గౌడ్, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దర్శి : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవాసంస్థ తరుపున ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. మెయిన్ బజారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పూల మాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చైర్మన్ దేవతి వరప్రసాద్, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడు ధనిరెడ్డి వెంకటరెడ్డి, మానవత సంస్థ కమిటీ సభ్యులు ఎస్ఎన్‌సిహెచ్ సుబ్బారావు, సిహెచ్ బసవయ్య, పానుగంటి మోహనరావు, రాజంపల్లె నరసింహారావు మాట్లాడారు. పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేనిదని అన్నారు.

తాళ్ళూరు : ఆంధ్రులు ఆరంభ శూరులు కాదు అనుకున్నది సాధించేవారని 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి పొట్టి శ్రీరాములు తన పట్టుదల, ఆత్మార్పణతో నిరూపించారని ప్రధానోపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1901లో జన్మించి 1952లో ప్రాణ త్యాగం చేసిన అమరజీవి సత్యం, అహింస, హరిజనోద్ధరణ నినాదాలతో స్వాతంత్రోద్యమంలో పాల్గొని తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని మద్రాసీలతో పోట్లాడి, ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములని గుర్తు చేశారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అమరజీవి త్యాగాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్‌పర్సన్ జనరాజుపల్లి నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.



పొట్టిశ్రీరాములకు నివాళులర్పిస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి

పెండింగ్ లోన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - దర్శి

గ్రామీణ నీటి సరఫరా విభాగం దర్శి సబ్ డివిజన్ వర్క్ చార్జ్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం ఆదివారం ఆర్‌డబ్ల్యుఎస్ పంప్ హౌస్ దగ్గర జూపల్లి గుర్రప్పనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం సబ్ డివిజన్ వర్క్ చార్జ్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఎం శ్రీనివాసరావు, జిల్లా వర్కచార్జ్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె రామ్‌మోహన్‌రావు హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్, ఐపిఎల్‌లోన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. సభ్యులందరూ కలిసికట్టుగా ఉండి యూనియన్ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కె రామ్‌మోహన్‌రావు, అధ్యక్షులుగా జూపల్లి గుర్రప్పనాయుడు, ఉపాధ్యక్షులుగా పి శివారెడ్డి, బరిగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎంఎం బేగ్, సహాయ కార్యదర్శులుగా ఎస్‌కె నజీర్, ఎ సత్యనారాయణ, ఎస్‌కె మస్తాన్‌వలి, కోశాధికారి పేమ్మా నారాయణను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా జూపల్లి అర్జున్‌రావు, జెవిఎస్ సత్యనారాయణ, వై మల్లారెడ్డి, కె శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



నూతనంగా ఎన్నికైన వర్క్‌ఛార్జిడు ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సభ్యులు

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కొనకనమిట్ల

నిత్యం జనం తిరిగే రద్దీ ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేకుండా ప్రమాదకరంగా ఉంది. ఇది ఎక్కడో అనుకుంటే పొరపాటే. గ్రామం నడిబొడ్డున సచివాలయం వద్ద ప్రధాన రహదారి ప్రక్కన ఈ పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ రహదారి గుండా పంచాయతీ ప్రజలందరూ కాలినడక, వాహనాలలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అంతేకాదు సచివాలయ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించాలంటే ఈ దారి గుండా వెళ్లాల్సిందే. పొలాలు దుక్కులు దున్నుకోవటానికి ట్రాక్టర్లను రైతులు పొలాలకు తీసుకు వెళ్లి వస్తుంటారు. పండించిన పొగాకు చెక్కులు అమ్మకాలకు పొదిలి తీసుకువెళ్లేటప్పుడు డోర్లు రెండు వైపులా వెడల్పుగా తీసి వెళ్తుంటారు. అలాంటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంత ప్రాధాన్యత కలిగిన స్థలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కంచే ఏర్పాటు చేయాలని పంచాయతీ ప్రజలు అభ్యర్థిస్తున్నారు.



కంచెలేకుండా ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



అధ్యక్షుడు రమేష్‌ను సత్కరిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా రమేష్

ప్రజాశక్తి - కనిగిరి

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా పట్టణానికి చెందిన మామిడి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తాను కృషి చేస్తానని తెలిపారు. తనను ఎన్నుకున్నందుకు ఆర్య వైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మామిడి రమేష్‌ను ఆర్యవైశ్య నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు వివిఆర్ మనోహరరావు, ఒలేటి చిన్న, అద్దంకి రంగబాబు, కొలిపర్తి మారుతి, కొప్పరపు సత్యాలు, తడికమల్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి ఆశయాలను కొనసాగించాలి

జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న జేసీ ప్రఖర్ జైన్

ప్రజాశక్తి-బాపట్ల

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ పిలుపునిచ్చారు. ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అమరజీవి ఆశయాలకు అనుగుణంగా యువత పని చేయాలన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని అయన అన్నారు. జిల్లా విద్యాశాఖ జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బాపట్ల ఆర్యవైశ్య సంఘం సమకూర్చిన మెమెంటోలు, విద్యాశాఖ ప్రశంసాపత్రాలను విద్యార్థులకు జేసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఇన్‌ఛార్జి డీఈవో జి.వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, బాపట్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తమాసు సత్యనారాయణ, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెల్లంపల్లి సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు బూర్లే రామ సుబ్బారావు, మామిడి రమేష్ కుమార్, టీడీపీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, సరోజినీ, ఆంద్రేయ, కొల్లూరి వెంకట్రావు పాల్గొన్నారు.

సంతమాగులూరు: సంతమాగులూరు తహశీల్దార్ కె.రవి బాబు ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం అవతరణకు ఆయన చేసిన త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీటీ రాఘవరావు, ఆర్ఐ రామారావు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



శింగరాయకొండలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పర్చూరు: పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం కోట్లబజార్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు మామిడిప హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవంగా గజిటెడ్ తీర్మానం చేసి ప్రభుత్వం నిర్వహించే విధంగా జీవో ఇచ్చిందన్నారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ వెంకట సుబ్బారావు, పి.వెంకటేశ్వరరావు, రంగా పూర్ణ సిద్దయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: పంగులూరులో అమరజీవి వర్ధంతి గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పోలిశెట్టి సీతారామయ్య పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, నున్నా వెంకట్రావు, సోము భాస్కరరావు, పోలిశెట్టి రామచంద్రరావు, ఇమ్మడిశెట్టి వెంకటరావు, నున్నా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం: పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పందిళ్ళపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మేడబలిమి శేఖర రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పొట్టి శ్రీరాములుకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శేఖర్ రావు మాట్లాడారు.

అద్దంకి: పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్‌లోని అమరజీవి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోజనపల్లి సత్యనారాయణ, అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూరపాటి రామ కోటేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు ఉడత్తు సురేష్, కురిచేటి ప్రసాద్, పొట్టి శివ, జవ్వాజి నాగమల్లేశ్వరరావు, చామర్తి కుమార్, సోమిశెట్టి తేజ, అత్తులూరి శ్రీనివాసరావు, చిరంజీవి, అమరా శ్రీనివాసరావు, మేడ అనిల్, కురిచేటి కార్తీక్, మిత్తింటి సాయి, మారం ప్రసన్న పాల్గొన్నారు. పట్టణంలోని పోతురాజు గండిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించారు. మెయిన్ రోడ్డులోని అమరజీవి విగ్రహానికి రోటరీ సభ్యు లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, పసుపులేటి ఆంజనేయులు, సంకా సుబ్రహ్మణ్యం, గార్ల పాటి శ్రీనివాసరావు, బాచిన పూర్ణచంద్రరావు, షేక్ అం జాద్ భాషా పాల్గొన్నారు.

చెరుకుపల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసన్, సిబ్బంది పాల్గొన్నారు. చెరుకుపల్లి సంత బజారులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించారు.

శింగరాయకొండ: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శింగరాయకొండలోని రైల్వే రహదారిలో ఉన్న విగ్రహానికి ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు కొత్తూరు శ్రీరంగ నాయకులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు కోటేశ్వరరావు, సుబ్బారావు, జిల్లా మురళి, న్యాయవాది శ్రీనివాసరావు, సురేష్, గాదంశెట్టి గుప్తా పాల్గొన్నారు. బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాజ సులోచన ఆధ్వర్యంలో విద్యార్థులు పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించారు.

వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం మాజీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్.కరీమ్, శ్రీనివాసులురెడ్డి, షేక్ సుల్తాన్, మాదాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: అమరజీవి పొట్టి శ్రీరాముల వర్ధంతి సందర్భంగా టంగుటూరు పురం సెంటర్‌లో టంగుటూరు మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టంగుటూరు ఉప సర్పంచి మక్కెన కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జనకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-అద్దంకి

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా గుంటూరులో జరుగుతున్న మాలల సింహగర్జన సభకు అద్దంకి నుంచి వందలాది మంది మాలలు బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదమ్ముల వంటి ఎస్సీ లను వర్గీకరణ పేరుతో విడదీయడం దారుణమన్నారు. ముందుగా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన అనంతరం విద్వాన్ జ్యోతి చంద్రమౌళి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ళ ఈ పోరాటంలో అద్దంకి ప్రాంత మాలలు ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి, బొమ్మనంపాడు, తిమ్మాయపాలెం, చక్రాయపాలెం, కొటికలపూడి, రెడ్డి పాలెం, వేలమూరిపాడు, నాగులపాడు, వెంపరాల, నిడమానూరు తదితర గ్రామాల నుంచి వందలాది మంది మాలలు బస్సులు, కార్లలో జైభీమ్ నినాదాలతో తరలి వెళ్లారు.



ఎమ్మెల్యే ఆనందబాబుతో నీటి సంఘాల అధ్యక్షులు

ఎమ్మెల్యే ఆనందబాబుని కలిసిన నీటి సంఘాల అధ్యక్షులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

నూతనంగా ఎంపికైన నీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆదివారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును కలిశారు. వీరిలో సూరేపల్లి నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు వాకా పాపారావు, షేక్ ఇబ్రహీం ఖాలీలుల్లా, భట్టిప్రోలు నీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, డొక్కు శ్రీనివాసరావు, పెద్దపులివర్రు నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు గుత్తా రవీంద్రబాబు, కె.వెంకటాద్రి ఉన్నారు. వీరి వెంట మండల టిడిపి కన్వీనర్ వాకా శేషుబాబు, నాయకులు రాయల ప్రసాదరావు, బొర్రా శేషగిరి, కుక్కల వెంకటేశ్వరరావు, కనపర్తి సుందర్రావు, జంగం సాంసన్, గొట్టుముక్కల లేనిన్ తదితరులు ఉన్నారు.

కారంచేడు సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి-కారంచేడు

కారంచేడు మండలంలో నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. నాగార్జునసాగర్ కాలువ కింద ఐదు సంఘాలు, కృష్ణ జలాల కింద ఐదు సంఘాలు మొత్తం పది సంఘాలకు శనివారం అధికారులు ఎన్నికలు నిర్వహించారు. కేడబ్ల్యుడి కారంచేడు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా భోయిన శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. అలాగే కేడబ్ల్యుడి కెనాల్ కొడవలివారిపాలెం సంఘం అధ్యక్షులుగా సజ్జ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా మామిడాల సాంబయ్య ఎన్నికయ్యారు. స్వర్ణ కెడబ్ల్యుడి కెనాల్ కింద అధ్యక్షులుగా నీరు కట్టు పాండురంగారావు, ఉపాధ్యక్షులుగా కట్టెబోయిన వెంకట సుబ్బారావులు ఎన్నికయ్యారు. కెడబ్ల్యుడి కుంకలమర్రు నీటి సంఘానికి అధ్యక్షులుగా రావి సూర్యనారాయణ (కృష్ణ), ఉపాధ్యక్షులుగా రామ్ భీమయ్యలు ఎన్నికయ్యారు. అలాగే కేడబ్ల్యుడి కారంచేడు నీటి సంఘానికి అధ్యక్షులుగా కామేపల్లి వీరనారాయణ, ఉపాధ్యక్షులుగా దగ్గుబాటి వెంకన్నలు ఎన్నికయ్యారు. ఎన్ఎస్పి స్వర్ణ సాగునీటి సంఘం అధ్యక్షులుగా అమిరిశెట్టి వల్లయ్య, ఉపాధ్యక్షులుగా కొట్టే సాంబయ్యలు ఎన్నికయ్యారు. ఎన్ఎస్పి కొడవలివారిపాలెం సంఘానికి అధ్యక్షులుగా కొసరాజు దిలీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా అమరనేని వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఎన్ఎస్పి స్వర్ణ కెనాల్ అధ్యక్షులుగా ద్రాక్షారపు ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా కోడూరి సుబ్బారావులు ఎన్నికయ్యారు. ఎన్ఎస్పి దగ్గుబాడు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా పఠాన్ మహబూబ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా నాదెండ్ల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఆదిపూడి ఎన్ఎస్పి నీటి సంఘానికి అధ్యక్షులుగా సోంపేట బలరామయ్య, ఉపాధ్యక్షులుగా మండూరి వేణుబాబులు ఎన్నికయ్యారు. ఏకగ్రీవ ఎన్నికల్లో అందరూ తెలుగుదేశం పార్టీ మద్దతు దారులు ఎన్నిక కావడం పట్ల పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు అభినందనలు తెలిపారు.

ఉత్సాహంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీదేవి, పి.శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో



పాటలు పాడుతున్న చిన్నారులు

స్థానిక ఐఎంఏ హాలులో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సవాలతో శనివారం రాత్రి వైభవంగా జరిగాయి. గుండె వైద్య నిపుణులు డాక్టర్ బాబురావు, సుభాషిణి దంపతులు, పలువురు చిన్నారులతో క్రిస్మస్ పాటలు పాడించి వారితో ప్రత్యేక స్కిట్‌లు చేయించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ నేపథ్యంలో క్రిస్మస్ తాత చిన్నారులను ప్రేమతో పలకరిస్తూ వారితో కలసి క్రిస్మస్ పాటలు పాడి పిల్లలు బహుమతులను అందించటం వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం క్యాండిల్ సర్వీసు చేసి కేక్ కటింగ్ నిర్వహించారు. ముందుగా సీనియర్ డాక్టర్ సాల్మాన్ రాజును, పలువురు వైద్యలను ఐఎంఏ ప్రతినిధులు శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రేమ విందు జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు సీనియర్ వైద్యులు, పలు విభాగాల ప్రముఖ వైద్యలు పాల్గొన్నారు.



క్యాండిల్ సర్వీస్ చేస్తున్న ఐఎంఎ వైద్యులు

దేశసమైక్యతకు పటేల్ కృషి మరువలేనిది

ఘనంగా ఉక్కు మనిషికి నివాళి

ప్రజాశక్తి-బాపట్ల

దేశ సమైక్యతకు, సమగ్రతకు పాటుపడిన వారిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అగ్రగణ్యులని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. ఆదివారం పటేల్ 75వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో పటేల్ నగర్‌లో ఆయన విగ్రహానికి పూలమా లలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ భారతదేశ ఏకీకరణలో ఆయన అద్భుతమైన పాత్రను పోషించారన్నారు. ఉక్కుమనిషిగా సంస్థానాలను విలీనపరచడంలో ఆయన ప్రతిభ అద్వితీయమైనదన్నారు. స్వాతంత్ర్య సమరంలోని అన్ని ఘట్టాలలో ఆయన చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధునిగా ఆయన చేసిన త్యాగం నిరుపమానమైనదన్నారు. దేశ తొలి ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు అనన్య సామాన్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు పెనుమత్స రామరాజు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, సాయి, ప్రమోద్, గోపి, ఆదినారాయణ పాల్గొన్నారు.



పటేల్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



నివాళులర్పిస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పి దామోదర్

పొట్టి శ్రీరాములు ఉద్యమస్ఫూర్తి ఆదర్శప్రాయం

ఎస్పి ఎఆర్.దామోదర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పొట్టి శ్రీరాములు ఉద్యమ స్ఫూర్తి కార్యదక్షత, త్యాగనిరతి నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని ఎస్పి ఎఆర్.దామోదర్ తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 72 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ 58 రోజులు ఆమరణ నిరాహార దీక్షతో ఆత్మార్పణ చేసి అమరుడయ్యారనానరు. ఆయన బలిదానం ఫలితంగా 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం అవతరించినట్లు తెలిపారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు కారణభూతుడయ్యారన్నారు. గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించారన్నారు. సత్యం, అహింస ఆశయాలతో హరిజనుల ఉద్ధరణకు పాటుపడ్డారన్నారు. అంటరానితనం నిర్మూలించేందుకు పొట్టిశ్రీరాములు చేసిన కషి ఎనలేనిదని కొనియాడారు. ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పి కె.శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామి రెడ్డి, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్




గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గిరిజనుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ తెలిపారు. ఒంగోలులోని రహదారులు మరియు భవనాల శాఖ అతిథి గృహ ప్రాంగణంలో గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి శంకర్ నాయక్ తెలుసుకున్నారు. నివాస స్థలాలు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందటానికి ప్రామాణికమైన ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఒంగోలులోని మున్సిపల్ వాణిజ్య సముదాయంలో గిరిజనులకు హక్కు మేరకు దుకాణాలు కేటాయించేలా చూడాలని ఈ సందర్భంగా ఎస్‌టి కమిషన్ సభ్యుడిని గిరిజనులు కోరారు. ఈ మేరకు వినతిపత్రాలు అనంతరం గిరిజనులు తన దష్టికి తీసుకువచ్చిన అంశాలను ఆయన మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒంగోలు మండల శివారులో కొత్తపట్నం వెళ్లే రోడ్డులో 55 గిరిజన కుటుంబాలకు (నక్కల తెగ వారికి) కేటాయించిన ఇళ్ల స్థలాలు నివాసయోగ్యంగా లేవన్నారు. లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాలకు గుడిసెలు మునిగిపోయాయని తెలిపారు. ఈ స్థలాన్ని నివాస యోగ్యంగా మార్చేందుకు లేదా ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు 15 రోజుల్లోగా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. కొత్తపట్నం ప్రాంతంలో ఉంటున్న గిరిజనులు చేపల వేటే ప్రధాన వత్తిగా జీవిస్తున్నారని , వీరికి కూడా ఇతర మత్స్యకారులకు ఇచ్చినట్లుగా గుర్తింపు కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆయన కోరారు. గుర్తింపు కార్డులు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి లభించే ప్రయోజనాలను గిరిజనులు పొందలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు నగరంలోని గిరిజన కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మున్సిపల్ వాణిజ్య దుకాణాల్లో గిరిజనులకు హక్కు మేరకు కేటాయింపులు చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుకు సూచించారు. ఆయా అంశాలపై అప్పటికప్పుడే కమిషనర్, ఒంగోలు తహశీల్దారుతోనూ మాట్లాడారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధులను ఎస్‌టి జనాభాను బట్టి తగిన నిష్పత్తిలో ఆ వర్గం వారి ప్రయోజనాల కోసం ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై ప్రత్యక్షంగా తానే వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకుంటానని కమిషనర్ చెప్పినట్లు శంకర్ నాయక్ తెలిపారు. గిరిజనుల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని శంకర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, గిరిజన సంఘాల నాయకులు పేరం సత్యం, సైదా నాయక్, గంటా సుబ్బారావు, డాక్టర్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉపాధి కల్పనే ధ్యేయం

- ఉపాధి హామీ చట్టం ద్వారా పనుల గుర్తింపు
- భూగర్భ జలాల పెంపుదలకు కృషి
- డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.విజయలక్ష్మి



ముఖాముఖి

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

పేదలకు ఉపాధి కల్పనే ధ్యేయంగా తాము పనిచేస్తున్నట్లు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.విజయలక్ష్మి తెలిపారు.ఉపాధి హామీ చట్టం ద్వారా కూలీలకు పనులు కల్పించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉపాధి హామీ చట్టం ద్వారా పేదలకు కల్పిస్తున్న ఉపాధి, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి పీడీ ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆమె మాట్లాలోనే....

జాబ్ కార్డులు పొందిన వారికి ఖచ్చితంగా 100 పనిదినాల కల్పన కోసం గ్రామ పంచాయతీల వారీగా చేపట్టాల్సిన పనులను గుర్తించారు. కూలీలు, మహిళా పొదుపు సంఘాల మహిళలు ,రైతులు, సచివాలయ సిబ్బంది, డ్వామా సిబ్బంది కలిసి పనులను గుర్తించారు. బాపట్ల జిల్లాలోని 25 మండలాలు ఉన్నాయి. వాటి పరిధిలోని 459 గ్రామ పంచాతీలు ఉన్నాయి. 2,65,896 జాబ్ కార్డులు ఉన్నాయి. ఎస్‌సిలు 83,493, ఎస్‌టిలు 11,223. ఇతరులు 1,70,454 మంది జాబ్ కార్డులు కలిగి ఉన్నాయి. ఇప్పటి వరకూ 1,64,392 మందికి 56,46,470 పని దినాలు కల్పించారు. ఎస్‌సిలు 19,88,949, ఎస్‌టిలకు 2,17,181, ఇతరులకు 34,40,340 మందికి పనిదినాలు కల్పించారు.

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం ద్వారా 140 రకాల పనులను గుర్తించింది. అయితే స్థానిక అవసరాలు, వనరుల మేరకు పనులు చేపడుతున్నారు.గ్రామాల సుస్థిరాభివృద్ధి కోసం పనులు చేపడుతున్నారు. ఇందులో 65 శాతం నేల, నీరు, వృక్షసంపద పెంపుదలకు కేటాయిస్తున్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన పనులు కూడా చేపడుతారు. ఇందులో భాగంగా గోకులాల నిర్మాణాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతున్నారు. పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందారులకు షెడ్లు మంజూరు చేస్తున్నారు. రైతులకు సంబంధించిన వ్యవసాయ భూముల్లో చెరువులు, కాలువల ఏర్పాటు, ఇంకుడుగుంతలు,మొక్కల పెంపకం తదితర పనులు చేపడుతున్నారు.

జిల్లాలో 2024-25 సంవత్సరంలో 41 వేల పనులను ప్రారంభించారు. అందులో వివిధ దశల్లో 31 వేల పనులు ఉన్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో ఉపాధి హామీ చట్టం ద్వారా రూ. 19,034.71 లక్షలు ఖర్చు చేశారు. అందులో వేతన రూపంలో రూ 15,031.9 లక్షలు, మెటీరియల్ కోసం రూ 3,388.55 లక్షలు వినియోగించారు. ఉపాధి హామీ కూలీల హాజరు కోసం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సాఫ్ట్‌వేర్ (ఎన్ఎంఎంఎస్) యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కూలీల ఫొటోతో కూడిన జాబ్, ఆధార్, బ్యాంక్ ఖాతాలను యాప్‌కు అనుసంధానం చేశారు.దీని ద్వారా ఉపాధి కూలీల హాజరును గుర్తించి వేతనాలు వారి బ్యాంక్ ఖాతాలకు నేరుగా జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

ఉపాధి హామీ అమలులో భాగంగా జిల్లాలోని వ్యవసాయ భూముల్లో భూగర్భ జలాల సంరక్షణ, వ్యవసాయ బావుల్లో నీటిమట్టం పెంపుదల కోసం కృషి చేస్తున్నారు. భూగర్భ జలాల పెంపుదలకు కృషి చేస్తున్నారు. ప్రధానంగా పండ్ల తోటల పెంపకం వాటి అభివృద్ధి కోసం అవసరమైన మేర జలాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడైనా వ్యవసాయ భూముల్లో భూగర్భ జలాల తగ్గుతున్నట్లు నమోదైతే జలాల పెంపుదల కోసం చర్యలు చేపడుతున్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా జిల్లాలో 113 కిలోమీటర్ల మేర రోడ్ల పక్కన, కాలువల వెంట మొక్కలు పెంచనున్నారు. 560 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం కోసం ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. రానున్న కాలంలో ఉద్యానవన పంటలకు నిధులు వెచ్చించనున్నారు.ఉపాధి హామీ చట్టం ద్వారా రెండు ఎకరాల్లో మడ అడవుల పెంపకం చేపట్టారు.



సలగల రాజశేఖర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు, నరేంద్ర వర్మ

బాపట్ల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి

బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు

అట్టహాసంగా ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల ప్రాంత అభివద్ధికి శక్తి వంచన లేకుండా కషి చేస్తానని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బావుడా) చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తెలిపారు. స్థానిక విద్యానగర్ మూడో లైన్‌లో ఏర్పాటు చేసిన సభలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా సలగల రాజశేఖర్ బాబు చేత జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ బాబు మాట్లాడుతూ బాపట్ల ప్రాంత అభివద్ధిలో పక్షపాతం లేకుండా తమ వంతు కషి చేస్తానన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా బాపట్ల ప్రాంతాన్ని మహానగరంగా తీర్చిదిద్దానని ఈ సందర్భంగా రాజశేఖర్ బాబు తెలిపారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సీనియర్ నాయకులు సలగల రాజశేఖర్ బాబు ప్రతిభను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించినట్లు తెలిపారు. అందులో భాగంగా రాజశేఖర్‌బాబు బ్రాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి ఇచ్చి సముచితంగా గౌరవించారన్నారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో బాపట్ల రేపల్లె నియోజకవర్గాలతో పాటు చీరాల పర్చూరు నియోజకవర్గాలను కలిపి మహానగరాలుగా తీర్చిదిద్దేందుకు కషి జరగాలన్నారు. అందుకు శాసనసభ్యులు కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రాజశేఖం ‌బాబును పలువురు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాధ రెడ్డి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య, చీరాల గోవర్ధన్ రెడ్డి, అనగానే శివప్రసాద్, జిల్లా రైతు నాయకులు సాంబశివరెడ్డి, స్థానిక నాయకులు మానం విజేత, పల్లం సరోజిని, పమిడి భాస్కరరావు, ముప్పలనేని శ్రీనివాసరావు, జనసేన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.